# తెలంగాణ చరిత్ర - రేచర్ల పద్మ నాయకులు

| | |
|---|---|
| **మూల పురుషుడు** | చెవిరెడ్డి (భేతాళ రెడ్డి) |
| **రాజ్య స్థాపకుడు** | మొదటి సింగమనాయకుడు |
| **రాజ చిహ్నం 1** | భైరవుడి శిల్పం |
| **రాజధానులు** | ఆమనగల్లు,<br>రాచకొండ ,<br>దేవరకొండ. |
| **బిరుదాంకితులు** | పంచపాండ్యదళ విభాళ |
| **గొప్పవారు** | అనవోత నాయకుడు (రాజ్య విస్తరణలో)<br>సర్వజ్ఞ సింగభూపాలుడు (సాహిత్యంలో) |
| **చివరివాడు** | 3వ సింగమనాయకుడు |

- రేచర్ల పద్మనాయకులనే వెలమ నాయకులని కూడా వ్యవహరిస్తారు.
- తెలంగాణలో రాచకొండ, దేవరకొండలు రాజధానులుగా రెండు శాఖలుగా వీరు పరిపాలించారు.
- రేచర్ల పద్మనాయకుల చరిత్రకు ప్రధాన ఆధారం - "వెలుగోటి వంశావళి".
- వెలుగోటి వంశావళి ప్రకారం వీరి మూలపురుషుడు - బేతాళరెడ్డి (చెవిరెడ్డి).
- గణపతి దేవుని కాలంలో ప్రసాదిత్యానాయకుడు, రుద్రనాయకుడు అనే వెలమలు సేనాపతులుగా పనిచేశారు.
- కాకతీయ సింహాసనంపై రుద్రమదేవిని అధిష్టింపజేసింది. ప్రసాదిత్య నాయకుడు.
- వీరు సుమారు 150 సం||లు పాలించారు.

## రేచర్ల పద్మ నాయకులు,వారి రాజకీయ చరిత్ర

### మొదటి సింగమ నాయకుడు :(క్రీ.శ.1326-1361)

ఇతను వెలమరాజ్య స్థాపకుడు, ఇతని రాజధాని "ఆమనగల్లు".

### మొదటి అనవోత నాయకుడు : (క్రీ.శ.1361-1384)

- రాచకొండ రాజ్యాన్ని నిర్మించి రాజధానిని ఆమనగల్లు నుంచి రాచకొండకు మార్చాడు.
- రాచకొండ శాసనం ప్రకారం ఇతను రాచకొండలో తవ్వించిన చెరువులు : అనవోతు సముద్ర , రాయ సముద్రం

- ఇతను త్రవ్వించిన ఇతర బావులు : సంకెళ్ళ బావి, కొలూకూటం బావి
- రాజ్యాన్ని రెండుగా విభజించి తమ్ముడైన మాధవ నాయకున్ని దేవరకొండ ప్రభువుగా నియమించు
- అప్పటి నుండి రాచకొండను అనవోత నాయకుని వారసులు, దేవరకొండను మాధానాయకుని వారసులు పాలించారు.

## రెండవ సింగమ నాయకుడు (సింగభూపాలుడు) (క్రీ.శ.1384-1399)]



ఇతను కవి, పండిత పోషకుడు.

**ఇతని రచనలు** : 1) రసవర్ణ సుధాకరం - అలంకార శాస్త్ర గ్రంథం.

సామాన్యులకు (వేశ్యలు) కూడా కావ్య ప్రబంధాలలో స్థానం కల్పించవచ్చు అని వాదించాడు.

2) సంగీత సుధాకరం - సంగీత శాస్త్ర గ్రంథం.

ఈ గ్రంథం సారంగ దేవుడు రచించిన సంగీత రత్నాకరంపై రాసిన వాఖ్యానం.

3) "కువలయావళీ” అనే పేరుతో “రత్నపాంచాలిక” అనే నాటకంను రచించాడు.

ఉత్సవాల సమయంలో ఈ నాటకం ను ప్రదర్శించేవారు. * ఇతని ఆస్థానంను శ్రీనాథుడు సందర్శించాడు. * **ఇతని ఆస్థాన కవులు:**

- విశ్వేశ్వరుడు - చమత్కార చంద్రిక (అలంకార శాస్త్రం)
- బొమ్మకంటి అప్పయార్యుడు - అమరకోశ గ్రంధానికి వాక్యంను రచించాడు.
- శాకల్య మల్లభట్టు - నిరోష్ట రామాయణం , ఉదార రాఘవం (కావ్యం) ,అవ్యయ సంగ్రహం (నిఘంటువు)
- శాకల్య మల్లభట్టు వేదాంత దేశకుని యొక్క కుమారుడు వరదా చార్యునితో వాగ్వాదంలో ఓడిపోయాడు.
- వేదాంత దేశికుడు-తత్త్వ సందేశ, రహస్య సందేశ, సుభాషనీతి అనే గ్రంథాలను రచించాడు.
- శాకల్య అయ్యలార్యుడు - భాస్కర రామాయణంను రచించాడు.
- సింగభూపాలుడు వైష్ణవాన్ని ఆదరించాడు.

## రావు మాదా నాయకుడు (క్రీ.శ.1421–1430)

- ఇతను గొప్ప విద్వాంసుడు, వైష్ణవ మతాభిమాని
- నాగారం చెరువు శాసనం ప్రకారం రామాయణానికి “రాఘవీయం” అనే వ్యాఖ్యానంను రాసి శ్రీరామచంద్రునికి అంకితం చేశాడు.
- శ్రీరంగనాథ స్వామికి “తొర్రూరు” గ్రామాన్ని శ్రీరంగపురం అగ్రహారం అనే పేరుతో దానం చేశాడు
- మాదానాయకుని భార్య నాగాంబిక రాచకొండ సమీపంలో “నాగసముద్రం” అనే చెరువును నిర్మించింది.

## మూడవ సింగమ నాయకుడు (క్రీ.శ.1430-1475)

- ఇతనే రాచకొండ రాజులలో చివరివాడు.
- ఇతని ఆస్థానాన్ని రెడ్డి రాజ్య విద్యాధికారి శ్రీనాథుడు సందర్శించాడు.
- ఇతని ఆస్థానంలో నైనాచార్యుడినే వైష్ణవ మతాచార్యుడు వైష్ణవ మత వ్యాప్తికి కృషిచేశాడు.
- బహ్మనీ సుల్తాన్ 3వ మహ్మద్ షా సేనాని నిజాం ఉల్ ముల్క్ ఖైరీ ఇతన్ని ఓడించడంతో రేచర్ల వెలమలరాజ్యం అంతమైంది.

**ఆస్థాన కవులు:**

**గౌరన రచనలు** - 1. నవనాథ చరిత్ర 2. హరిశ్చంద్ర పాఖ్యానం 3. లక్షణ దీపిక

**కొరవి గోపరాజు** - సింహాసన ద్వాత్రింశిక.



**పోతన :** ఇతనుసర్వజ్ఞ సింగభూపాలునికి సమకాలికునిగా పేర్కొంటారు.

**ఇతని రచనలు:** • వీరభద్ర విజయం (శైవగ్రంథం, తొలిరచన)

- భోగిని దండకం (సర్వజ్ఞ సింగునికి మరియు భోగినిల మధ్య ప్రేమ మారచించబడిన తొలి తెలుగు దండకం)
- నారాయణ శతకం.
- భాగవతం (8 స్కందములు) - దీనిని శ్రీరామచంద్రునికి అంకితమిచ్చాడు



**రాచకొండ కోట:**

- ఈ కోటలో ఉన్న ఒక దేవాలయం రామప్పదేవాలయాన్ని పోలి ఉంది.
- ఈ కోటలోనే సీతారామ లక్ష్మణుల విగ్రహాల ఆలయం ఉంది. -
- పద్మ నాయకుల యొక్క రాజచిహ్నమైన బైరవ శిల్పాలు ప్రతికోట ద్వారం వద్ద ఉన్నాయి.

**నర్సింహుల గుట్ట:**

- ఈ గుట్టపై గుహాలయంలో ద్వాదశ అల్వారుమూర్తులను చెక్కారు.
- ఈ ఆలయ పై భాగంలో రామాయణంలోని పుత్రకామేష్టి యాగం, అశ్వమేధయాగ చిత్రలేఖనాలు చిత్రించారు.

## దేవరకొండ వెలమలు




- స్వతంత్ర వెలమ రాజ్య స్థాపకుడు సింగమ నాయకుని కుమారులు- 1) అనవోతా నాయకుడు 2) మాదా నాయకుడు
- అనవోతా నాయకుడు రాచకొండకు రాజుగా ఉండి తన తమ్ముడిని దేవరకొండకు రాజుగా చేసి రాజ్యాన్నిరెండుగా విభజించాడు.
- దీంతో మాదానాయకుడి సంతతివారిని దేవరకొండ వెలుమలని పిలుస్తారు.

**మాదా నాయకుడు.**

- దేవరకొండను రాజధానిగా చేసుకొని పాలన సాగించాడు.
- నల్లమల కొండలపై ఉన్న శ్రీశైల ఉత్తర ద్వారంగా ప్రసిద్ధి గాంచిన ఉమామహేశ్వర క్షేత్రానికి ద్వార మండపంను నిర్మించినట్లు శాసనం వేయించాడు.

### పెదవేదగిరి నాయకుడు

- భాస్కర రామాయణంను రచించిన నలుగురు కవుల్లో ఒకరైన 'శాకల్య అయ్యలార్యుడు' ఇతని ఆస్థాన కవి.

### లింగము నేడు :

దేవరకొండ వెలమ రాజుల్లో చివరివాడు.

## మత పరిస్థితులు

### శైవ మతం :

- 'ఘుడే రాయవంశం' పద్మనాయకుల కాలంలో శైవంను ప్రచారం చేశారు.
- తొలి ముసునూరి, వెలమ రాజులు శైవ మతాన్ని ఆదరించారు.
- తీవ్రవాద శైవమతంలో అనేక క్రూర ఆచారాలు ఉండేవి. -
- వీరి క్రూర ఆచారాలు :

### 1) రణం కడుపు:

- వీరు భైరవుడిని ఆరాధించేవారు.
- రణం కడుపును పద్మనాయకులు ప్రవేశపెట్టగా, రెడ్డి రాజులు కాలంలో ప్రాచుర్యంలోకి వచ్చింది.
- మరణించిన వారి రక్తమాంసాలతో వండిన అన్నంను భైరవుడికి నైవేద్యంగా సమర్పించడమే రణముకుడుపు.

### 2) చంపుడు గుడి:

- కొరవి గోపరాజు రచించిన సింహాసన ద్వాత్రింశిక గ్రంథంలో స్త్రీ-పురుషులు దైవంపైఅపరిమిత భక్తి వల్ల ఆత్మార్పణం చేసుకుంటున్నారని తెలపబడింది.
- చంపుడు గుడినే వీరశిరోమండపం అంటారు.
- దీని ప్రధాన కేంద్రం : శ్రీశైలం
- వీరు తమ శరీరాన్ని దేవునికి (శివునికి) మొక్కుబడిగా చెల్లిస్తారు.

## వైష్ణవ మతం :

- రామానుజాచార్యుని అనంతరం శ్రీవైష్ణవ శాఖ వడగల్, తెంగల అను శాఖలుగా విడిపోయింది.
- తెలంగాణాలో వడగల్ శాఖ ప్రాచుర్యం పొందింది.
- వడగల్ శాఖ అహోబిలంలో మఠం ను ఏర్పాటు చేసుకొని తమ సిద్ధాంతాలు ప్రచారం చేశారు.
- వడగల్ శాఖను ప్రచారం చేసిన వాడు - వేదాంత దేశికుడు.
- సర్వజ్ఞ సింగభూపాలుని కోరిక మేరకు వేదాంత దేశికుడు రచించిన గ్రంథాలు: * సుభాషిత నీతి, రహస్య సందేశ ,తత్త్వ సందేశ

## గ్రామ దేవతలు:

- శక్తి రూపాలైన దుర్గ, భద్రకాళి, కాళిలను అమ్మవారిగా ప్రతి గ్రామంలో దేవతలను ప్రతిష్టించారు.
- ఈ దేవతలకు జంతుబలులు ఇచ్చి తమ మొక్కులను తీర్చుకునేవారు.
- శ్రీనాథుడు 'చిన్న చిన్న రాళ్ళు చిల్లర దేవుళ్ళు' అంటూ పేర్కొన్నాడు.
- ముఖ్య దేవాలయాలు : శ్రీశైలం, త్రిపురాంతకం




- శ్రీశైల దేవాలయానికి అనుబందంగా మఠాలు ఉండేవి - గంటామఠం , కలుమఠ్ ,విభూతి మఠం , భిక్షావృత్తిమఠం (గౌరన, శ్రీనాథుడులను ఆదరించింది)

### రేచర్ల పద్మ నాయకుల శాసనాలు

### 1. కందికొండ శాసనం : (అనపోతా నాయకుడు క్రీ.శ. 1365)

జల్లపల్లి కోటను జయించుట, చెంజెర్ల యుద్ధంలో క్షత్రియులను ఓడించుట, ధరణికోట వద్ద రెడ్డి రాజులను ఓడించుట ఈ శాసనంలో ప్రస్తావించబడినది.

**2. అనపోతనాయకుని భువనగిరి శాసనం: (అనపోతా నాయకుడు క్రీ.శ. 1378)**

ఇది అసంపూర్తి శాసనం. ముసునూరి కాపయనాయకుని ఓడించి భువనగిరి దురమును సాధించిన సందర్భముగా వేయించిన శాసనమిది.

**3. దేవలమ్మ నాగారం శాసనం : ( రాణి నాగాంబిక క్రీ.శ. 1427 )**

రేచర పదునాయకుల వంశావళి వర్ణించబడింది. విష్ణువు, శ్రీరాముని స్తుతి ఈ శాసనంలో ఉంది.

**4. ధర్మపురి శాసనం : ( తిరుమలయ్య క్రీ.శ. 1753)**

ధర్మపురి నరసింహస్వామి భోగమంటపం పుష్కరిణికి ప్రాకారము నిర్మించిన సందర్భంగా వేసిన శాసనం.

తెలుగు adda247




